# వైభవంగా లక్ష్మీనరసింహుడి నిత్య తిరుకల్యాణం



యాదగిరిగుట్ట ప్రధాన ఆలయంలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట, అక్టోబర్ 8 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ఆదివారం ఉదయం స్వామి వారికి సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు కల్యాణమూర్తులకు గజవాహన సేవ నిర్వహించారు. అనంతరం వెలుపలి ప్రాకార మండపంలో తూర్పునకు అభిముఖంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణోత్సవం జరిపారు. సుమారు గంటన్నరపాటు సాగిన వేడుకల్లో భక్తులు పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు. స్వామివారి నిత్యోత్సవాలు తెల్లవారుజాము నుంచే మొదలయ్యాయి. ఉదయం సుప్రభాతసేవతో నారసింహుడిని మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన జరిపారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు తిరువీధి, దర్బార్ సేవల్లో భక్తులు పాల్గొని తరించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జితపూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా కొనసాగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయం సందడిగా మారింది. స్వామివారిని సుమారు 15 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ. 27,68,578 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత తెలిపారు.

# దళితబంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు

- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- తిరుమలగిరిలో దళితబంధు పథకంపై అవగాహన సదస్సు



నాగారం మండల దళితబంధు లబ్ధిదారుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్

నాగారం/తుంగతుర్తి, అక్టోబర్ 8 : దళితబంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఆదివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో నాగారం, తుంగతుర్తి మండలాల దళితబంధు లబ్ధిదారుల అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వెనుకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ బృహత్తర పథకాన్ని చేపట్టారన్నారు. తిరుమలగిరి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 2500 మంది లబ్ధిదారులకు ఈ పథకం అందజేసినట్లు తెలిపారు. రెండో విడుత నాగారం మండలంలో 124 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని ఆకాంక్షించారు. దళారులను నమ్మి లబ్ధిదారులు మోసపోవద్దని సూచించారు. ఒక వేళ ఎవరైనా దళారులకు డబ్బులు ఇచ్చినట్లయితే దళితబంధు యూనిట్‌ను బంద్ చేస్తామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రతి కుటుంబం కేసీఆర్ వెంటే ఉండాలని, మరోసారి మీ దీవెనలతో కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో నన్ను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. నాగారం మండల లబ్ధిదారులతో జరిగిన సమావేశంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు పొదిల రమేశ్, ఎంపీటీసీ వడ్డె పరశురాములు, మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్‌కుమార్, మహేందర్, యాదగిరి, శ్రీనివాస్, ఆంజనేయులు, మహేశ్, రమేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తుంగతుర్తి లబ్ధిదారులతో జరిగిన సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు, దొంగరి శ్రీను, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లగొండలో గులాబీ జెండా ఎగురడం ఖాయం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- గంగపుత్ర ఫిషర్‌మెన్ కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



గంగపుత్ర ఫిషర్‌మెన్ కుటుంబ సభ్యులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నీలగిరి, అక్టోబర్ 8 : వచ్చే ఎన్నికల్లో నల్లగొండ బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని గంగపుత్ర ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి చెందిన దాదాపు 100 కుటుంబాలవారు, 19వ వార్డు పరిధిలోని మరో 50 కుటుంబాల సభ్యులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి గులాబీ కంవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక సీఎం కేసీఆర్ ప్రథమంగా దృష్టి సారించిన రంగం మత్స్యకార రంగమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కోట్లాది చేప పిల్లలను ఉచితంగా అందజేయడంతోపాటు గ్రామాల్లో తిరిగి చేపలు అమ్ముకునేందుకు సబ్సిడీపై వాహనాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. నేడు తెలంగాణలో అమలవుతున్న పథకాలు కావాలని ఇతర రాష్ట్రాల ప్రజలు డిమాండ్ చేస్తుండడంతో ఆయా రాష్ట్రాల పాలకులతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజల డిమాండుపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇదే అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. నల్లగొండ పట్టణంలో చాలా మంది మత్స్యకారులు రోడ్లపై చేపలు అమ్ముతున్నారని, వారందరికీ ప్రత్యేకంగా చేపల మార్కెట్ నిర్మించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు, గంగపుత్ర ఫిషర్‌మెన్ కమ్యూనిటీ గౌరవాధ్యక్షుడు సింగం రామ్మోహన్, అధ్యక్షుడు మునాస ప్రసన్న, వడ్డెబోయిన ఆంజనేయులు, మంగలపల్లి శంకర్, గుండు అంజయ్య, సింగం శ్రీనివాస్, సింగం లక్ష్మి, అంబటి అనూరాధ, మునాస సుగుణమ్మ, గంగుల హిమరాణి, గంగాభవానీ, పద్మ, సైదమ్మ పాల్గొన్నారు.

# అభివృద్ధికి మద్దతుగానే బీఆర్ఎస్‌లో చేరికలు

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- ఇంద్రపాలనగరంలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

రామన్నపేట, అక్టోబర్ 8 : రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమానికి మద్దతుగానే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, సీఎం కేసీఆర్ ముందు చూపుతో ప్రవేశపెట్టిన పథకాలతో ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీతో సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా నిలిచాడన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. పార్టీలో చేరిన వారిలో బోనగిరి వెంకటేశం, ఎలిమినేటి నరేశ్, వడ్లకొండ నరేశ్, తెలకపల్లి సాయి, గర్దాసు శ్రీకాంత్, నల్ల కిరణ్, మట్టి ప్రేమ్‌కుమార్, భువనగిరి సంపత్, పంగ నరేశ్, మండల శ్రీకాంత్, నిఖిల్, బందెల అనిల్, గర్దాసు సాయి, మహేశ్, శ్రీకాంత్, రమేశ్, ఉపేందర్, నరేశ్, సతీశ్ చందు ఉన్నారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రమ్, నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, యాదయ్య, లింగస్వామి, నర్సింహ, వెంకటేశం, కరుణాకర్, భాస్కర్, మల్లేశం, సంపత్, సాయికుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు



కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- బేతిరాంతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట, అక్టోబర్ 8 : మోసపూరిత కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో తుర్కపల్లి మండలం బేతిరాంతండాకు చెందిన వార్డు సభ్యురాలు రేణుకా బాబూరావునాయక్, సంధ్య, లైలాపాట్నాయక్, సంగ్యాతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లకావత్ వెంకటేశ్‌నాయక్, దుర్గాప్రసాద్, భూక్యా రమేశ్, నరేశ్, భాస్కర్ నాయక్, దత్తాయిపల్లికి చెందిన జెర్రిపోతుల భానుప్రసాద్, కోట వేణు, ఎద్దు చందు, దేవరుప్పల మనోజ్‌తోపాటు 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొంగిడి మాట్లాడుతూ.. మూడోసారి కూడా ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే గ్రామాల్లో అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే 24 గంటల విద్యుత్, దళితబంధు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, రైతుబీమా, ఆసరా పింఛన్ పథకాలు నిలిచిపోతాయని స్పష్టం చేశారు. ఎన్నికల వేళ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేశ్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బద్దూనాయక్, సర్పంచ్ రామ్మోహన్ శర్మ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ ఎంపీటీసీ రఘురాములు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణయాదవ్, భాస్కర్‌నాయక్, నవీన్ నాయక్, మాజీ సర్పంచ్ రమేశ్‌యాదవ్, భాస్కర్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా వెంకటరమణ



అంగన్‌వాడీ టీచర్ వెంకటరమణను సన్మానిస్తున్న సూర్యాపేట కలెక్టర్ వెంకట్రావ్

చివ్వెంల, అక్టోబర్ 8 : చివ్వెంల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కాశీంపేటకు చెందిన అంగన్‌వాడీ టీచర్ వెంకటరమణ జాతీయ స్థాయిలో ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికైనట్లు జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ వెంకటరమణను సన్మానించి రూ.25 వేల నగదు బహుమతి అందజేశారు. మోడల్ అంగన్‌వాడీ కేంద్రంగా మార్చేందుకు రూ.లక్ష కేటాయించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ, సూర్యాపేట జిల్లాకు పేరు తెచ్చినందుకు మంత్రి జగదీశ్‌రెడ్డి వెంకటరమణకు అభినందనలు తెలిపారు. కేంద్ర మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10న వెంకటరమణకు సన్మానం జరుగనున్నది.